

## గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

02లో

- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ




శుక్రవారం14 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:10

# సీఎం రాకతో...
# 2600 ప్లాట్లు, రూ.8 కోట్లపై ఆశలు...




- జగ్గారెడ్డి మున్సిపల్ ఎన్నికల వాగ్దానం పై ఆసక్తి
- జగ్గారెడ్డి పట్టుదలకు మారుపేరుగా ఉంటారని ప్రజల భావన
- సంగారెడ్డి సభలో జగ్గారెడ్డి సీఎం రేవంత్ ను ఒప్పించి "పేట" పేదలకు 2600 ప్లాట్లు...
- సదాశివపేటలోని ప్రతి వార్డుకు రూ.8 కోట్ల ప్రకటన ఇప్పిస్తారని ప్రజల ఎదురుచూపులు



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్:

తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్ గా ఉన్న జగ్గారెడ్డి 2012 సంవత్సరంలో సదాశివపేట పట్టణంలో 5,000 మంది నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు 5,000 ఇంటి స్థలాలు (ప్లాట్లు) పంపిణీ చేశారు.

మిగతా 2 లో



# గీతన్నల చైతన్య యాత్ర ను జయప్రదం చేయండి

మెదక్ (ప్రజాజ్యోతి )

మానుకోట నుండి ట్యాంక్ బండ్ హైదరాబాద్ వరకు 2026 ఆగస్టు 2నుండి 18 తేదీ వరకు నిర్వహిస్తున్నరు గీతన్నల చైతన్య యాత్రలో భాగంగా బుధవారం రాత్రి ఏడు గంటలకు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాకు చేరుకుంది. యాత్రను భాగంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మేకపోతుల రమణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రావడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ జిల్లా గౌడ సంఘం నాయకులు ఆరేళ్ళ జనార్దన్ గౌడ్ , మంగ రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించి ట్యాంక్ బండ్ పై విగ్రహం ప్రతిష్టించాలని మరియు నూతన కల్లు విధానం రూపొందించి తక్షణ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమించాము.

మిగతా 2 లో

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మొదటిపేజీ తరువాయి



**హత్నూర 13ఆగష్టు (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు.గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గీతన్నల చైతన్య బస్సు యాత్ర గురువారం నాడు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ కు చేరుకోగా మండల గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఆగస్టు 02 నుంచి 18 వరకు బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గీతా కార్మికులకు 4వేల పెన్షన్, 10 లక్షల ఎక్స్గ్రేషియో ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాల పైబడిన గీతా కార్మికుల అందరికీ పెన్షన్ ఇవ్వాలని కోటి ఈతముక్కలకు నంబర్ వేసి రక్షించాలని కోరారు.ఈత చెట్లను చంపిన వారిపై కఠినంగా శిక్షించాలని, ప్రతి సొసైటికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు.గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమం కోసం కేటాయించిన 67 ఏళ్లు కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆగస్టు 18న సర్వాయి పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండి పై విగ్రహం ఏర్పాటు చేయాలని సర్వాయిపేట తాటికొండ ఖిలాసాపురం కోటాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల గౌడ సంఘం నాయకులు ఆంజనేయులు గౌడ్, రాజాగౌడ్, దౌల్తాబాద్ ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్, నాగ ప్రభు గౌడ్, వెంకటేష్ గౌడ్, ధనుంజయ్ గౌడ్, రవీందర్ గౌడ్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గ

---

# సీఎం రాకతో... 2600 ప్లాట్లు, రూ.8 కోట్లపై ఆశలు...

మొదటిపేజీ తరువాయి

ఆ తరువాత తెలంగాణ వాదంతో 2014 లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం 5 వేల మంది పేదలకు ఇచ్చిన ప్లాట్లను రద్దు చేసింది. ప్లాట్లు రద్దు అయ్యాయి అన్న కోపంతో ప్రజలు 2018లో ఎన్నికల్లో జగ్గారెడ్డి పై అభిమానం చాటుతూ ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడంతో ప్లాట్ల వ్యవహారం ముందుకు సాగకుండా వ్యూహాత్మకంగా అడ్డుకున్నది.

**జగ్గారెడ్డి మున్సిపల్ ఎన్నికల వాగ్దానంపై ఆసక్తి**

గడిచిన ఏడు నెలల క్రితం సదాశివపేటలో జగ్గారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార పర్వంలో సదాశివపేట గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో జగ్గారెడ్డి కేవలం 6 నెలల్లో సదాశివపేటలోని 26 వార్డుల్లో ప్రతి వార్డు కు 100 ప్లాట్ల చొప్పున నిరుపేదలకు 2,600 ప్లాట్లు ఇచ్చి తీరుతానని, ప్లాట్లతో పాటు ప్రతి వార్డుకు అభివృద్ధి కోసం రూ. 8 కోట్లు సీఎం రేవంత్ రెడ్డి తో కేటాయింపజేస్తానని జగ్గారెడ్డి గాంధీ విగ్రహం సాక్షిగా వాగ్దానం చేశారు. జగ్గారెడ్డి వాగ్దానాన్ని గౌరవిస్తూ సదాశివపేట ప్రజలు సదాశిపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు. మొత్తం 26 వార్డుల్లో మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసి సరిగ్గా 9 నెలల సమయం పూర్తి కావడం ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 రోజున సంగారెడ్డికి రావడం, లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించడం, అదే సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు. సంగారెడ్డి తో పాటు సదాశివపేట పట్టణాలపై సీఎం రేవంత్ రెడ్డి వరాలు కురిపిస్తారని ప్రజలు ఆశతో ఉన్నారు.

**సీఎం ప్లాట్ల ప్రకటన కోసం ఎదురుచూపులు**

సంగారెడ్డి లో సీఎం సభలో సదాశివపేట వాసుల ప్లాట్ల పంపిణీ హామీ కూడా ఉంటుందని సదాశిపేట నిరుపేదలు భావిస్తున్నారు దాంతోపాటు జగ్గారెడ్డి ఇచ్చిన మరో మున్సిపల్ ఎన్నికల హామీ ప్రతి వార్డుకు రూ. 8 కోట్ల నిధుల మంజూరు ప్రకటన కూడా సీఎం రేవంత్ రెడ్డి నోటి నుండి వస్తుందని సదాశిపేట ప్రజలు ఆశతో ఉన్నారు ఇదే జరిగితే సదాశిపేట పట్టణవాసుల ఆనందం రెట్టింపు అవడం ఖాయం సదాశిపేట పట్టణంలో 50 ఏళ్లుగా ఏ నాయకుడు ప్లాట్లు పంపిణీ చేయలేదు. 2012 సంవత్సరంలో ఎమ్మెల్యేగా జగ్గారెడ్డి పంపిణీ చేసిన 5000 ప్లాట్లు రద్దు కావడం ఇప్పుడు జగ్గారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి రద్దయిన ప్లాట్లను పంపిణీ చేస్తారని సొంత ఇల్లు లేని నిరుపేద ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

**లి ఇచ్చిన హామీలు తీరుస్తే, ప్రజలు, శ్రేణుల్లో నయా జోష్**

సదాశివపేట పట్టణం నుంచి సీఎం బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు భారీగా ప్రజలు సిద్ధమవుతున్నారు. సీఎం నోట ప్లాట్లు, రూ.8 కోట్ల నిధుల ప్రకటన వస్తే సంబరాలు చేసేందుకు ఇటు ప్రజలు అటు కాంగ్రెస్ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నారు.

# గీతన్నల చైతన్య యాత్ర ను జయప్రదం చేయండి.

మొదటిపేజీ తరువాయి

పెద్ద ఎత్తున సాగిన ఈ యాత్రలో గీత కార్మికులు అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి తాటి , ఈత వృక్ష సంపదను ప్రకృతి మనకు ప్రసాదించింది. వీటిపై ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకువచ్చి గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచాలి వృత్తిలో జరుగుతున్న ప్రమాదాల నివారించాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు మనకు ఇచ్చిన హామీలు పెన్షన్ 4000 లు, 10 లక్షల ఎక్స్గ్రేషియా అమలుచేయాలని వారు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వన దుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

మెదక్ (ప్రజాజ్యోతి )



మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాచారం చంద్రశేఖర్ ను వన దుర్గ భవాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ వివరాలు:**

- అధ్యక్షులు: నాచారం చంద్రశేఖర్ – గౌరవాధ్యక్షులు: రాజ్ కుమార్
- ఉపాధ్యక్షులు: అబ్రహం, తిగిట సాయిరాం, చింతల సిద్దు
- ప్రధాన కార్యదర్శి: ఎస్. రాము – సహాయ కార్యదర్శులు: నరేష్ యాదవ్, సైఫదిన్
- కోశాధికారి: మహేష్
- ముఖ్య సలహాదారులు: ఆకుల పెంటయ్య, ఆంజనేయులు, జయరాజ్
- కార్యవర్గ సభ్యులు: సాయి గౌడ్, సందీప్ గౌడ్, డి. దుర్గయ్య, మధు, బిక్షపతి, సత్యానంద్

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాచారం చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ కమిటీ తనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.పత్రికా మిత్రులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ తెలిపారు. సమాజంలో జర్నలిజం పట్ల ఉన్న గౌరవాన్ని మరింత పెంపొందించే విధంగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులతో పాటు పత్రికా, మీడియా మిత్రులందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## తూప్రాన్‌లో దొంగల హల్‌చల్.. ఇంట్లోకి చొరబడి భారీగా చోరీ!

- తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు

తూప్రాన్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 13:

తూప్రాన్ పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తుతెలియని దొంగలు టార్గెట్ చేసి భారీ చోరీకి పాల్పడ్డారు. పురోహితుడు కామేష్ కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఇంటి యజమాని తిరిగి వచ్చేసరికి ప్రధాన తాళాలు పగులగొట్టి ఉండటంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా, బీరువా ధ్వంసం చేసి అందులోని 5 తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.4 లక్షల నగదు అపహరించినట్లు గుర్తించారు.వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో తూప్రాన్ సీఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్ఐ గంగరాజు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించి ఆధారాల సేకరణ చేపట్టారు.ఇంటిని రెక్కీ చేసి పక్కా ప్లాన్‌తోనే దొంగలు చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. చోరీకి పాల్పడిన వారిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని సీఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు.



## పబ్లిక్ స్కూల్ తరలింపుపై భగ్గుమన్న వెల్దుర్తి యువత

- మండల కేంద్రాన్ని కాదని.. చిన్న గ్రామానికి స్కూల్ తరలింపుపై తీవ్ర ఆగ్రహం

- స్కూల్‌ను తరలిస్తే ఊరుకోం.. రిలే నిరాహార దీక్షతో యువత హెచ్చరిక

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 13:




వెల్దుర్తి మండల కేంద్రానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కుకునూర్ గ్రామానికి తరలించే ప్రతిపాదనపై స్థానిక యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పాఠశాలను మండల కేంద్రంలోనే ఏర్పాటు



చేయాలనే డిమాండ్‌తో గురువారం బస్టాండ్ సమీపంలో నల్లబ్యాడ్జీలు ధరించి రిలే నిరాహార దీక్షకు దిగింది. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేసింది.మండల కేంద్రానికి మంజూరైన స్కూల్‌ను మరో గ్రామానికి ఎలా తరలిస్తారు? అంటూ యువకులు ప్రశ్నించారు. వెల్దుర్తిలో పాఠశాల నిర్మాణానికి స్థలం లేదంటూ కొందరు అధికారులు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం అందించారని వారు ఆరోపించారు. వాస్తవానికి గ్రామ పరిధిలో సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, దానిని పరిశీలించకుండా స్కూల్‌ను కుకునూర్‌కు తరలించే నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు.వెల్దుర్తి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే మండలంలోని సుమారు 26 గ్రామాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని యువకులు పేర్కొన్నారు. స్కూల్‌ను కుకునూర్‌కు తరలిస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, తల్లిదండ్రులు రాకపోకల పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని పునఃపరిశీలించి, వెల్దుర్తిలోనే పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని యువత డిమాండ్ చేసింది. అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు .స్కూల్ తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని యువకులు స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలో వెల్దుర్తి గ్రామ సర్పంచ్ దండం ఆదర్శ్, నాలా చెరువు నరేందర్ గౌడ్,శేఖర్ గౌడ్, చందు, కిచ్చుగారి సీను, నవీన్, ముకుందం,గోనెష్ ప్రవీణ్ గౌడ్, మహేష్ గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# పీఆర్సీని ప్రకటించి వెంటనే అమలు చేయాలి..

- ఆరు పెండింగ్ డీఏలను విడుదల చేయాలి..
- సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి..
- తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ.



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) రాష్ట్రశాఖ పిలుపు మేరకు కొండాపూర్ మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం ఇంకా జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పీఆర్సీ రిపోర్టును తెప్పించి అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలతో పాటు ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి, పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ఆరోగ్య కార్డులు వెంటనే మంజూరు చేయాలి**

కొత్త ఆరోగ్య పథకం కోసం గత మూడు నెలలుగా ఉపాధ్యాయుల వేతనాల నుంచి 1.5 శాతం చొప్పున జమ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయకపోవడం సరికాదన్నారు. వెంటనే ఆరోగ్య పథకం మార్గదర్శకాలను విడుదల చేసి, ఉపాధ్యాయులకు ఎలాంటి జాప్యం లేకుండా వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**సీపీఎస్‌ను రద్దు చేయాలి**

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలను చెల్లించడంతో పాటు వారిని రెగ్యులరైజ్ చేసి వేతన స్కేళ్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి**

విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించిన జీవో 25ను సవరించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

**ఆగస్టు 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు**

సమస్యల పరిష్కారం కోసం తదుపరి కార్యాచరణలో భాగంగా ఆగస్టు 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న ఇందిరా పార్క్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు యం. లక్ష్మయ్య యాదవ్, ఎస్. ప్రవీణ్ కుమార్, సంతోష్ కుమార్, జగన్నాథం, ఎల్. పుండరికం, నర్సింహులు, రవీందర్, వెంకటేశం, శ్రీనివాస్, వెంకయ్య, బాలకృష్ణ, రాఘవేంద్ర, సాంబశివుడు, ఆదిరాజు, అరవింద్, సంజీవయ్య, రాములు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

---



# తెలంగాణరాష్ట్ర జలసిరి పథకం

- ప్రతి నీటి బొట్టు భవిష్యత్తుకు బలము - వర్ష జలాన్ని సంరక్షిద్దాం భూగర్భ జలాలను పెంచుదాం పచ్చని తెలంగాణను నిర్మిద్దాం

**కల్హేర్. 13.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

తెలంగాణ జలసిరి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచి, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు పలు జల సంరక్షణ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.

ప్రధాన జల సంరక్షణ నిర్మాణాలు

**ఇంకుడు గుంతలు (మ్యాజిక్ సోక్ పిట్స్)**

- వ్యక్తిగత సోక్ పిట్: 1.2 ఐ 1.2 ఐ 1.8 మీటర్లు
- అంచనా వ్యయం: రూ. 7,500/-
- సామూహిక సోక్ పిట్: 2.4 ఐ 2.4 ఐ 2.0 మీటర్లు
- అంచనా వ్యయం: రూ. 13,000/-

**ఫామ్ పాండ్స్ (ఫార్మ్ పాండ్స్ )**

- 12 ఐ 12 మీటర్ల ఫామ్ పాండ్‌కు సుమారు 2 గుంటల భూమి అవసరం
- అంచనా వ్యయం: రూ. 80,000/-
- 20 ఐ 20 మీటర్ల ఫామ్ పాండ్‌కు సుమారు 5 గుంటల భూమి అవసరం
- అంచనా వ్యయం: రూ. 4,00,000/-

**ఊట కుంటలు (పెర్కొలేషన్ ట్యాంకులు)**

భూగర్భ జలాలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. 2వ, 3వ క్రమ గుల్లీలలో వీటిని నిర్మించవచ్చు.

- క్యాచ్‌మెంట్ విస్తీర్ణం: సుమారు 75625 ఎకరాలు
- దీర్ఘకాలిక భూగర్భ జల వినియోగానికి తోడ్పడతాయి.

**బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు**

వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేర్చి బోర్‌వెల్‌లను రీచార్జ్ చేయడమే లక్ష్యం.

- రీచార్జ్ పిట్ పరిమాణం: సుమారు 10 ఐ 10 అడుగులు
-అవసరమైన క్యాచ్‌మెంట్: సుమారు 2 ఎకరాలు, 500 మి.మీ. వర్షపాతం ఆధారంగా.

**వ్యవసాయ బావుల తవ్వకం (బహిరంగ బావులు)**

వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యతను పెంచేందుకు బహిరంగ బావుల నిర్మాణం చేపట్టవచ్చు.

- వ్యాసం: సుమారు 6 మీటర్లు
- లోతు: సుమారు 20 మీటర్లు
- నిర్మాణంలో ఆర్ సీసీ రింగ్/వాల్ వంటి రక్షణ ఏర్పాట్లు ఉపయోగించవచ్చు.
- అంచనా వ్యయం: రూ. 3,50,000/- వరకు.

**నీటి సంరక్షణే సుస్థిర భవిష్యత్తుకు మార్గం**

వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచవచ్చు. ఫామ్ పాండ్లు, సోక్



పిట్లు, పెర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, వ్యవసాయ బావులు వంటి చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మన నినాదం "నీటిని ఆదా చేయండి భవిష్యత్తును కాపాడండి!"

ప్రతి ఇంటా నీటి సంరక్షణ

- ప్రతి గ్రామంలో జల సంరక్షణ
- పచ్చని తెలంగాణ



# 14న సుధీర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:**

సుధీర్ 3వ జయంతిని పురస్కరించుకుని సుధీర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్, నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 14న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుడు ముజాహీద్ చిస్తీ తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ప్రతి ఏడాది సుధీర్ జయంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం రక్తదాన శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుధీర్ ఫ్రెండ్స్‌ను అభినందించారు. ఆగస్టు 14న నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి, జిల్లాలోని వివిధ ఏరియా ఆసుపత్రుల ద్వారా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి రక్తదానం చేయలేని వారు నారాయణఖేడ్‌లోనే నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని నిర్వాహకులు కోరారు. ఒక్కరి రక్తదానం అత్యవసర సమయంలో ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదాతలు రక్తదానానికి ముందు తగిన ఆహారం తీసుకుని శిబిరానికి రావాలని సూచించారు. సుధీర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమంలో యువత, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని సుధీర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్, నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ నిర్వాహకులు కోరారు.

# 16న జరిగే టీఎస్‌యుటీఎఫ్ మహిళా సదస్సును జయప్రదం చేయండి

**నారాయణఖేడ్, ఆగస్టు 12:**




మహిళా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎస్‌యుటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు ఐలా బాయి, మహిళా కన్వీనర్ స్వరూప రాణి పిలుపునిచ్చారు. గురువారం వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ..నేటి మహిళలు శాస్త్ర, సాంకేతిక, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ దేశ అభివృద్ధికి దోహదపడుతున్నప్పటికీ, ఇంటా బయటా వివక్ష, అవమానాలు, పరిమితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కేవలం మాటలకే పరిమితం కాకుండా మహిళల హక్కులు, గౌరవం, సమానత్వం, భద్రత కోసం ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయులు, బాలికలు పాఠశాలల్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు, ముఖ్యంగా మరుగుదొడ్ల సౌకర్యం కూడా సక్రమంగా లేకపోవడం ఆందోళనకరమన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, శ్రమదోపిడీపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సమస్యలపై సామాజిక స్పృహతో ప్రశ్నిస్తూ, పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘంగా టీఎస్‌యుటీఎఫ్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మహిళా సమస్యలపై చర్చించడంతో పాటు భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో ప్రధాన అంశాలు ప్రస్తుత విద్యా విధానం మహిళలపై ప్రభావం అంశంపై ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి మరియం ధావలే ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. రాజ్యాంగం మహిళల హక్కులు అంశంపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ జి. రాధారాణి ప్రసంగించనున్నారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యలు అంశంపై ఎస్‌టీఎఫ్ఐ కార్యదర్శి శ్రీమతి ఎన్. అరుణకుమారి మాట్లాడనున్నారు. ఉపాధ్యాయ సంఘాల్లో మహిళల భాగస్వామ్యం అంశంపై ఎస్‌టీఎఫ్ఐ పూర్వ ఉపాధ్యక్షురాలు ఎం. సంయుక్త ప్రసంగించనున్నారు. అలాగే టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్‌టీఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి చావా రవి, టీఎస్‌యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ తదితరులు సదస్సులో పాల్గొని సందేశాలు అందించనున్నారు. మండలం నుంచి అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు తరలివచ్చి ఆగస్టు 16న నిర్వహించే మహిళా సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మే నెల జీతం వెంటనే చెల్లించాలి

## - ప్రతినెల ఏడో తేదీ లోపు మున్సిపల్ నుండి వేతనాలు చెల్లించాలి
## - సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి



జహీరాబాద్ మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మే నెల వేతనం పెండింగ్లో ఉందని దీంతో పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే మే నెల వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ కోరారు. ఈ సమస్య పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యం లో మున్సిపల్ కమిషనర్ తో చర్చించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ జనరల్ బడ్జెట్ లేదనే పేరుతో ఎస్టీఓల ద్వారా వేతనాలు ఇవ్వడానికి చెక్కు పంపడం తో ఇప్పటివరకు కనీసం ఆ నెల జీతం కూడా రాకుండా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులకు కూడా వేతనాలు విడుదల చేయకుండా ట్రెజరీలో మూలిగిస్తూ పెద్ద ఎత్తున కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని బడా కాంట్రాక్టర్లకు మాత్రం వెంట వెంటే నిధులు ఇస్తున్న ప్రభుత్వం మున్సిపల్ లో పారిశుద్ధ కార్మికుల వేతనాలు మాత్రం ట్రెజరీలో నిలిపివేయడం సరైనది కాదని తక్షణమే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు. స్పందించిన కమిషనర్ టెక్నికల్ సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని లేని పక్షంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుండే కేటాయిస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు యశోదమ్మ మోహన్ సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో నారాయణఖేడ్ ముందంజ

## -ఓటర్ల వివరాల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ యం.ఏ ఫహీం





నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ముందంజలో ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూత్ స్థాయి ఏజెంట్ల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర ఆహార సంస్థ చైర్మన్, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి యం.ఏ ఫహీం హాజరై బూత్ స్థాయి ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటివరకు ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన వారిని అభినందించారు. ఇది మొదటి దశ మాత్రమేనని, తదుపరి దశలు కూడా ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా యం.ఏ ఫహీం మాట్లాడుతూ.. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఉమ్మడి మెదక్ జిల్లాలో ముందంజలో ఉండటం సంతోషకరమైన విషయమన్నారు. రాబోయే దశల్లోనూ ఇదే ఉత్సాహంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైన చోట ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు షేర్ చేసిన ఆరుగురిపై కేసులు సీ. ఐ. వెంకటరెడ్డి. కంగ్టి

కల్హేర్ 13.ఆగస్టు ప్రజా జ్యోతి




సోషల్ మీడియా వేదికగా చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన వీడియోలను షేర్ చేసిన ఆరోపణలపై కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన ఆరుగురిపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత ఏడాది మార్డి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల ద్వారా చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన వీడియోలను ఇతరులకు షేర్ చేసినట్లు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (×4జ) గుర్తించింది. ఈ నేపథ్యంలో సంబంధిత ఇన్‌స్టాగ్రామ్ యూజర్ ఐడీలకు చెందిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇప్పటికే ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయగా, తాజాగా మరో ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులపై దర్యాప్తు కొనసాగుతోంది. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఎవరూ చూడడం లేదని భావించి చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన వీడియోలను చూడటం, నిల్వ చేయడం, షేర్ చేయడం లేదా ఇతరులకు పంపడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే పోక్సో యాక్ట్ సెక్షన్ 15 మరియు ×ాఖీ సెక్షన్ 67(బీ) కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. సోషల్ మీడియాను ఉపయోగించే ప్రతి ఒక్కరూ చట్టాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని కాంజీపూర్ తండాకు చెందిన శిరీష బాయి, బోజ్య నాయక్ కుటుంబం నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించి, నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సొంతిల్లు ప్రతి కుటుంబానికి చిరకాల స్వప్నమని, ఆ కల సాకారం కావడం ఎంతో సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ముంతాజ్ సెట్, శంకర్ నాయక్, రాపర్తి రవి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తండా ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నారాయణఖేడ్ మున్సిపాలిటీ వార్డు అధికారులు పండరీ, ప్రవీణ్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వి.ప్రశాంతి ఆదేశాల మేరకు గురువారం 5, 10, 7, 14 వార్డు ప్రజల నుంచి వచ్చిన పింఛన్ దరఖాస్తులను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితరులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# గ్రామ పంచాయతీ కల్హేర్

## చేయూత పెన్షన్ కోసం ప్రత్యేక అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా

## -" ప్రతి అర్హుడికి చేయూత ప్రతి కుటుంబానికి భరోసా". సర్పంచ్ కోడి గంగారాం

**కల్హేర్ 13.ఆగస్టు ప్రజా జ్యోతి**

కల్హే ర్ గ్రామ ప్రజలకు ముఖ్య ప్రకటన

గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ పథకాల ద్వారా చేయూత అందించాలనే సంకల్పంతో గ్రామ పంచాయతీ ముందుకు సాగుతోంది. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే మా ప్రధాన లక్ష్యం.

పెన్షన్‌కు అర్హులైన వర్గాలు
వితంతువులు
ఒంటరి మహిళలు
వికలాంగులు
గీత కార్మికులు
చేనేత కార్మికులు

ప్రతి అర్హుడికి పెన్షన్ ఇది సంకల్పం, ఇది మా బాధ్యత
అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకొని, అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీని సంప్రదించాలి.
మన గ్రామం మన బాధ్యత మన అభివృద్ధి
సర్పంచ్
కోడి గంగారాం

**" అందరికీ చేయూత**
**అందరికీ భరోసా కలిసి**
**నిర్మిద్దాం కల్హేర్.**




# ట్రాక్టర్లతో నేడు ఘనంగా తిరంగా యాత్ర

**అందోల్, (ప్రజాజ్యోతి):**



ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండ లంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేడు శు క్రవారం ట్రాక్టర్లతో ప్రతిష్టాత్మకంగా తిరంగా యాత్ర నిర్వహించనున్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా భారీగా నిర్వహించనున్న ఈ యాత్రకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.యాత్రలో పాల్గొనే వారు ఉదయం 8:30 గంటలకే సుల్తాన్‌పూర్‌కు చేరుకోవాలని, నిర్ణీత సమయానికి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి తిరంగా యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# మహిళలు వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## – మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:**

మహిళలు బ్యాంకుల ద్వారా అందించే వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకుని చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి అన్నారు.గురువారం నారాయణఖేడ్ పురపాలక సంఘం మెప్మా విభాగం, పట్టణ సమాఖ్యలోని టీఎంసీ బి. అనిత ఆధ్వర్యంలో ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త మహిళా సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాలు, వీధి వ్యాపారులకు రుణాల మంజూరు, పీఎం స్వనిధి పథకం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ వి. ప్రశాంతి మాట్లాడుతూ.. మహిళలు వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్‌లో మరిన్ని రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు.అలాగే వీధి వ్యాపారులు పీఎం స్వనిధి పథకం ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పట్టణ సమాఖ్య ఆర్పీలు, ఓబీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫయాజ్ నగర్ మరియు జంజం కాలనీలో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

## - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపాలిటీ అభివృద్ధి పనులు

## - చైర్మన్ మహమ్మద్ యూనుస్





**జహీరాబాద్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు ఫయాజ్ నగర్, జంజం కాలనీలో నూతనంగా నిర్మించనున్న మురికి కాలువ నిర్మాణ పనులకు గురువారం మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఫయాజ్ నగర్, జంజం కాలనీలో మురుగు నీటిపారుదల వ్యవస్థకు సంబంధించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మురికి కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. కాలువ నిర్మాణం పూర్తయితే మురుగునీరు నిల్వ ఉండకుండా సక్రమంగా ప్రవహించే అవకాశం ఉండటంతో పాటు కాలనీల్లో పరిశుభ్ర పరిస్థితులు మరింత మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, ప్రజలకు అవసర మైన మౌలిక వసుతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారి శుద్ధ్యం తదితర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.మురికి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిర్మాణ సమయంలో స్థానికు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శి పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి :
పట్టణంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచడంలో డ్రైనేజీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని చైర్మన్ అన్నారు. మురుగునీరు నిలిచిపోవడం వల్ల దోమలు, దుర్వాసనతో పాటు ప్రజలకు అసౌకర్యం కలిగే అవకాశం ఉందని, అందువల్ల మురికి కాలువల నిర్మాణం, మరమ్మత్తులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.
– ప్రజల సహకారం అవసరం మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ మున్సిపాలిటీ చేపడుతున్న అభివృద్ధి పను లకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి ప్రభాకర్ పేర్కొన్నారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు స్థానికులు అధికారు లకు సహకరించాలని, కాలువల్లో చెత్త చెదారం వెయ్యకుండా పారిశు ధ్యన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్, ఏ ఈ ఖాజా, వార్డు కౌన్సిలర్ జైనబీ అక్రమ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఫయాజ్ నగర్, జంజం కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. నూతన మురికి కాలువ నిర్మాణంతో తమ సమస్యకు పరిష్కారం లభించు నుండటం పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక చవితికి ముందే విద్యుత్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - నామ స్రవంతి రవి కిరణ్

**జహీరాబాద్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్)**

వచ్చే నెల 14న ప్రారంభం కానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని జహీరాబాద్ పట్టణం లోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల వద్ద విద్యుత్ భద్రతా ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని 27వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నామ స్రవంతి కోరారు. ఈ మేరకు విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ వైర్ల విషయంలో ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కేబుళ్లు అస్తవ్యస్తంగా, బహిరంగంగా ఉండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంటోందని తెలిపారు. ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఇప్పటికే ఉన్న విద్యుత్ కేబుళ్లను సురక్షితమైన ఇన్సులేటెడ్ కేబుళ్లతో మార్చడంతో పాటు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా భవాని మందిర్ రోడ్డులోని రాచన్నపేట్ యువజన సంఘం వారు ప్రతిష్ఠించే వినాయక మండపం వద్ద ప్రతి




సంవత్సరం విద్యుత్ వైర్ల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, మండపానికి విద్యుత్ వైర్లు చాలా దగ్గరగా ఉన్నాయని వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యేలోపు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆయా మండపాల వద్ద విద్యుత్ సరఫరా, వైరింగ్, కేబుళ్లను పరిశీలించి అవసరమైన మరమ్మతులు, మార్పులు చేపట్టాలని నామ స్రవంతి కోరారు. భక్తులు, నిర్వాహకులు, ప్రజల భద్రత దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసర రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామరవి కిరణ్, నరేష్ రెడ్డి పాల్గొన్నారు..

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:**

నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్ పుస్తకాలను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా అందిస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి 12 నాణ్యమైన లాంగ్ నోట్ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసించడం అభినందనీయమన్నారు. కళాశాల రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించడం నియోజకవర్గానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమయ్యేందుకు ప్రతి మండల కేంద్రంలో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయానికి తన సొంత నిధుల నుంచి రూ.50 వేల విలువైన పుస్తకాలను త్వరలో అందజేస్తానని హామీ ఇచ్చారు.కళాశాలలో అత్యధిక మార్కులతో మొదటి ర్యాంకు సాధించే విద్యార్థికి తన తండ్రి స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి పేరుతో నిర్వహిస్తున్న పీకేఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందజేస్తామని గతంలో ప్రకటించిన విషయాన్ని





గుర్తుచేశారు. తన తండ్రి జన్మదినం సందర్భంగా అక్టోబర్ 2న ఆ గోల్డ్ మెడల్‌ను అందజేస్తామని తెలిపారు.

**విద్యతోనే నిజమైన గౌరవం**

డబ్బు, పదవి, విద్య సమాజంలో గౌరవాన్ని తీసుకొస్తాయని, అయితే డబ్బు, పదవి అందరికీ లభించకపోవచ్చని, విద్య మాత్రం ప్రతి ఒక్కరూ కష్టపడి సాధించగలిగే సంపద అని అన్నారు. విద్యతో జ్ఞానం, ఆత్మవిశ్వాసం, మంచి వ్యక్తిత్వం పెంపొందుతాయని, సమాజంలో మంచి పేరు, గౌరవం లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, గురువులు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 13:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తితో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప అన్నారు. గురువారం నిజాంపేటలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సంగప్ప విద్యార్థులు, యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు తిరంగా ర్యాలీల్లో పాల్గొంటూ దేశభక్తిని చాటుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. గతంలో జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కొంతమందికే ఉండేదని, ప్రతి పౌరుడికి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవించే హక్కును కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు రాజు గౌడ్, పార్టీ నాయకులు పట్నం మాణిక్, కాశీనాథ్, చిలుక అంజి, నాగధర్ సాయి, సగణాకర్, మల్లేశం, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం

## - చేయూత పెన్షన్ కోసం ప్రత్యేక అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా

## " ప్రతి అర్హుడికి చేయూత ప్రతి కుటుంబానికి భరోసా". సర్పంచ్ కోడి గంగారాం

**కల్హే ర్ 13.ఆగస్టు ప్రజా జ్యోతి**

కల్హే ర్ గ్రామ ప్రజలకు ముఖ్య ప్రకటన

గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ పథకాల ద్వారా చేయూత అందించాలనే సంకల్పంతో గ్రామ పంచాయతీ ముందుకు సాగుతోంది. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే మా ప్రధాన లక్ష్యం.

పెన్షన్‌కు అర్హులైన వర్గాలు

వితంతువులు

ఒంటరి మహిళలు

వికలాంగులు

గీత కార్మికులు

చేనేత కార్మికులు

ప్రతి అర్హుడికి పెన్షన్ ఇది సంకల్పం, ఇది మా బాధ్యత

అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకొని, అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీని సంప్రదించాలి.

మన గ్రామం మన బాధ్యత

మన అభివృద్ధి

సర్పంచ్

కోడి గంగారాం

" అందరికీ చేయూత అందరికీ భరోసా కలిసి నిర్మిద్దాం కల్హే ర్.

# బట్టలు కుట్టించేందుకు వెళ్లి యువతి అదృశ్యం

- ఆచూకీ కోసం గాలింపు చేపట్టిన పోలీసులు.. సమాచారం ఉంటే తెలియజేయాలని విజ్ఞప్తి

**రాయికోడ్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోగల జంబ్గి (కె) గ్రామానికి చెందిన బైకాడి అనిత (23) అదృశ్యమైన ఘటనపై రాయికోడ్ పోలీసులు కేసు నమోదు చేసి ఆమె ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. అనిత ఈ నెల 11న ఉదయం 9 గంటల సమయంలో బట్టలు కుట్టించేందుకు రాయికోడ్ గ్రామానికి వెళ్లింది.అయితే ఆ తర్వాత ఆమె తిరిగి ఇంటికి చేరుకోలేదు.దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు,స్నేహితులు,తెలిసిన వారి వద్ద ఆరా తీయడంతో పాటు పరిసర ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ ఆమె జాడ తెలియలేదు.దీంతో అనిత తండ్రి బైకాడి విఠల్ (55) ఈ నెల 12న రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైమ్ న.92/2026 యు/హెచ్ ఉమెన్ మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.అనిత ఆచూకీ తెలిసిన వారు లేదా ఆమెను ఎక్కడైనా గుర్తించిన వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.కుటుంబ సభ్యులకు ఆమె ఆచూకీ తెలియజేయడంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సమాచారం కోసం 8712661852 కు సంప్రదించాలని కోరారు.

# సదాశివపేటలో బైక్ దొంగల ముఠా అరెస్ట్.. 7 మోటార్ సైకిళ్లు స్వాధీనం!

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో మోటార్ సైకిల్ దొంగల ముఠా గుట్టు రట్టయింది! గత కొన్ని నెలలుగా పట్టణంలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను సదాశివపేట పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితులు పెద్దవాగు బుచ్చి రాములు, మునిపల్లి సుధాకర్, బోయిని ప్రదీప్‌లు ఒకే ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ.. వచ్చిన జీతం సరిపోక, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించేందుకు దొంగతనాలు బాటపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి దొంగిలించిన 6 బైకులతో పాటు, నేరానికి వాడిన మరో ద్విచక్ర వాహనాన్ని కలిపి మొత్తం 7 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ ఇ. వెంకటేష్ వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో ప్రశంసనీయంగా వ్యవహరించిన ఎస్సైలు లక్ష్మారెడ్డి, నగేష్‌తో పాటు క్రైమ్ టీమ్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.








# పది మీటర్ల జాతీయ జెండాతో జోగిపేటలో తిరంగాయాత్ర

**అందోల్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటుతూ అందోల్‌జోగిపేట మున్సిపాలిటీలో గురువారం భారీ తిరంగాయాత్రను ఘనంగా నిర్వహించారు. సుమారు పది మీటర్ల భారీ జాతీయ జెండాను చేతబూని నాయకులు, కార్యకర్తలు, యువత పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా దేశభక్తి నినాదాలతో పట్టణ పరిసరాలు మార్మోగాయి.ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మహేష్వర్ పావని మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశభక్తిని చాటేందుకు తిరంగాయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ దేశం, ధర్మం పట్ల అంకితభావంతో పనిచేస్తూ భారతదేశాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.దేశం కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పవన్, అందోల్ నియోజకవర్గ కో-కన్వీనర్ మహేష్వర్ సుమన్, మాజీ అందోల్ అసెంబ్లీ కన్వీనర్ ప్రభాత్, ప్రధాన కార్యదర్శి మ్యాదరి పాపయ్య, యువమోర్చా నాయకులు, కౌర్పోల్ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, రాంసాన్‌పల్లి మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, రోళ్లపాడు మాజీ సర్పంచ్ నర్సింలు, సీనియర్ నాయకులు గుండెగల నరసింహులు, హరీష్, గణేష్, నరేష్, శ్రీనాథ్, సాయికుమార్, మాణిక్యం, ప్రశాంత్, సాయిరాం, వినీత్, నాగరాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్








**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఆగస్టు 13:-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియం, మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఎస్డబ్ల్యూఎస్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఈ నెల 15న సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నందున, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నందున, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సభా ప్రాంగణంలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీటింగ్ ఏర్పాట్లు, పార్కింగ్, విద్యుత్, రాకపోకల మార్గాలు తదితర అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. శాఖల వారీగా అప్పగించిన విధులు, బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్‌తో పాటు సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఐఎస్డబ్ల్యూ ఎస్పీ, డీఎస్పీ హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, సభా వేదిక, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్, రాకపోకల మార్గాలు, సభా ప్రాంగణం తదితర అంశాలలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి, పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేశభక్తి నినాదాలతో మార్మోగిన వట్పల్లి

## - హర్ ఘర్ తిరంగ్ ర్యాలీకి భారీ స్పందన..

## - విద్యార్థులతో కలిసి అడుగులు వేసిన బీజేపీ శ్రేణులు







**అందోల్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు వట్పల్లి మండలంలో దేశభక్తి ఉప్పొంగింది. జాతీయ జెండాలు చేతబూనిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా కదలడంతో ప్రధాన వీధులు తిరంగాలతో కళకళలాడాయి. భారతీయ జనతా పార్టీ వట్పల్లి మండల శాఖ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.డాన్ బాస్కో, శాంతినికేతన్, అక్షర, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు, విద్యార్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల చేతుల్లో రెపరెపలాడిన జాతీయ జెండాలు, దేశభక్తి నినాదాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ సందర్భంగా మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు అరవింద్ పటిల్, మండల ఇన్‌చార్జి భూమయ్య, జీఎస్ యాదయ్య, ఉపాధ్యక్షులు యాద గౌడ్, వెంకట్రావు, రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పాండు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంగమేశ్వర్, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, నాగరాజు, గోపాల్, విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి స్ఫూర్తిని చాటాలి ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేస్తూ దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# గొర్రెలు మేపుతున్న మహిళ కళ్లల్లో కారం కొట్టి బంగారు గొలుసు అపహరణ

## - నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన రాయికోడ్ పోలీసులు



**రాయికోడ్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**

గొర్రెలు మేపుతున్న ఒంటరి మహిళ కళ్లల్లో కారం పొడి కొట్టి,ఆమె మెడలోని బంగారు గొలుసును అపహరించిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔరంగనగర్ గ్రామానికి చెందిన కొల్లూరి లక్ష్మి (33), భర్త రాజు, 2026 మే 3న చర్ల రాయిపల్లి శివారులోని చింతచెట్టు వద్ద గొర్రెలను మేపుతుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమె కళ్లల్లో కారం పొడి చల్లాడు.అనంతరం ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితురాలు అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు,వాహన నంబర్ తదితర ఆధారాలను పరిశీలించిన పోలీసులు నిందితుడిని హస్నాబాద్ గ్రామానికి చెందిన మొట్టిగ ఈశ్వర్‌గా గుర్తించారు.దర్యాప్తులో నిందితుడు ఇదే తరహాలో పటాన్‌చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా చైన్ స్నాచింగ్‌కు పాల్పడి అక్కడి పోలీసులకు పట్టుబడి జ్యుడీషియల్ రిమాండ్‌కు వెళ్లినట్లు వెల్లడైంది.అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన ఈశ్వర్‌ను  పోలీసులు విచారించగా,లక్ష్మి నుంచి బంగారు గొలుసు అపహరించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి బాధితురాలి నుంచి అపహరించిన సుమారు మూడు తులాల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం మొట్టిగ ఈశ్వర్‌ను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.

# తెలంగాణరాష్ట్ర జలసిరి పథకం

## - ప్రతి నీటి బొట్టు భవిష్యత్తుకు బలము

## -వర్ష జలాన్ని సంరక్షిద్దాం భూగర్భ జలాలను పెంచుదాం పచ్చని తెలంగాణను నిర్మిద్దాం ఎంపీడీఓ హరి నందన్ రావు కలేహేర్.

**కల్హేర్. 13.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

తెలంగాణ జలసిరి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచి, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు పలు జల సంరక్షణ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.

ప్రధాన జల సంరక్షణ నిర్మాణాలు

**ఇంకుడు గుంతలు (మ్యాజిక్ సోక్ పిట్స్)**

- వ్యక్తిగత సోక్ పిట్: 1.2 ఐ 1.2 ఐ 1.8 మీటర్లు
- అంచనా వ్యయం: రూ.7,500/-
- సామూహిక సోక్ పిట్: 2.4 ఐ 2.4 ఐ 2.0 మీటర్లు
- అంచనా వ్యయం: రూ.13,000/-

**ఫామ్ పాండ్స్ (ఫార్మ్ పాండ్స్ )**

- 12 ఐ 12 మీటర్ల ఫామ్ పాండ్‌కు సుమారు 2 గుంటల భూమి అవసరం
- అంచనా వ్యయం: రూ.80,000/-
- 20 ఐ 20 మీటర్ల ఫామ్ పాండ్‌కు సుమారు 5 గుంటల భూమి అవసరం
- అంచనా వ్యయం: రూ.4,00,000/-

**ఊట కుంటలు (పెర్కొలేషన్ ట్యాంకులు)**

భూగర్భ జలాలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. 2వ, 3వ క్రమ గుల్లీలలో వీటిని నిర్మించవచ్చు.
- క్యాచ్‌మెంట్ విస్తీర్ణం: సుమారు 75625 ఎకరాలు
-దీర్ఘకాలిక భూగర్భ జల వినియోగానికి తోడ్పడతాయి.

**బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు**

వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేర్చి బోర్‌వెల్‌లను రీచార్జ్ చేయడమే లక్ష్యం.
- రీచార్జ్ పిట్ పరిమాణం: సుమారు 10 ఐ 10 అడుగులు
- అవసరమైన క్యాచ్‌మెంట్: సుమారు 2 ఎకరాలు, 500 మి.మీ. వర్షపాతం ఆధారంగా.

**వ్యవసాయ బావుల తవ్వకం (బహిరంగ బావులు)**

వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యతను పెంచేందుకు బహిరంగ బావుల నిర్మాణం చేపట్టవచ్చు.
- వ్యాసం: సుమారు 6 మీటర్లు
- లోతు: సుమారు 20 మీటర్లు
- నిర్మాణంలో ఆర్ సీసీ రింగ్/వాల్ వంటి రక్షణ ఏర్పాట్లు ఉపయోగించవచ్చు.
-అంచనా వ్యయం: రూ.3,50,000/- వరకు.

నీటి సంరక్షణే సుస్థిర భవిష్యత్తుకు మార్గం

వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచవచ్చు. ఫామ్ పాండ్లు, సోక్ పిట్లు, పెర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, వ్యవసాయ బావులు వంటి చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

## మన నినాదం

## “నీటిని ఆదా చేయండి భవిష్యత్తును కాపాడండి!”

ప్రతి ఇంటా నీటి సంరక్షణ ( ప్రతి గ్రామంలో జల సంరక్షణ ( పచ్చని తెలంగాణ